రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎప్పుడైనా రెండు విషయాల మధ్య ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తే, అది పాపం కానంత వరకు, వారు సులభమైన దాన్నే ఎంచుకునే వారు. ఒకవేళ అది పాపమైతే, ఆయన దాని నుండి ఎంతో దూరంగా ఉండేవారు

ఉమ్ముల్ మోమినీన్ ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన: రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎప్పుడైనా రెండు విషయాల మధ్య ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తే, అది పాపం కానంత వరకు, వారు సులభమైన దాన్నే ఎంచుకునే వారు. ఒకవేళ అది పాపమైతే, ఆయన దాని
నుండి ఎంతో దూరంగా ఉండేవారు. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన కోసం
ఎన్నడూ ప్రతీకారం తీర్చుకోలేదు - కానీ అల్లాహ్ పవిత్రత ఉల్లంఘించబడినప్పుడు
మాత్రం, ఆయన అల్లాహ్ కోసం ప్రతీకారం తీసుకునేవారు." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

"విశ్వాసుల మాతృమూర్తి అయిన ఆయిషా రదియల్లాహు అన్హా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సద్గుణాలను వివరిస్తూ ఇలా చెప్పినారు: 'ఆయనకు ఎప్పుడైనా రెండు విషయాల మధ్య ఎంపిక చేసుకునే అవకాశం లభించినప్పుడు, సులభమైన దాన్నే ఎంచుకునేవారు - అది పాపానికి దారి తీసేది కాకపోతే. ఒకవేళ అది పాపమైతే, దాని నుండి అత్యంత దూరంగా ఉండేవారు. అటువంటి సందర్భాలలో ఆయన కఠినమైన మార్గాన్నే ఎంచుకునేవారు.'" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన వ్యక్తిగత హక్కుల కోసం ఎన్నడూ ప్రతీకారం తీసుకోలేదు. ఆయన ఎల్లప్పుడూ క్షమించే స్వభావం కలిగి ఉండేవారు. కానీ అల్లాహ్ పవిత్ర హద్దులు ఉల్లంఘించబడినప్పుడు మాత్రమే, ఆయన అల్లాహ్ కోసం ప్రతీకారం తీసుకునేవారు. ఆయన అల్లాహ్ కోసం అత్యంత కోపంతో ప్రతిస్పందించే వ్యక్తి."

https://sunnah.global/hadeeth/te/show/6389